ఎన్నికల కోడ్ అమలు నేపథ్యంలో గ్రామాలలో పరిశీలన

విశాలాంధ్ర - కవిటి : 2024 సార్వ త్రిక ఎన్నికలు నేపథ్యంలో ఎంసిసి లీడర్ కెవిఎ సత్యనారాయణ మండలంలోని కొజ్జి రియా, జాడుపూడి ఆర్ఎస్, బెలగాం, రాజ పురంతో పాటుగా పలు గ్రామాలలో ఎన్నికల కోడ్ అమలుపై పలు కార్యాలయాలు పరిశీ లించారు. గ్రామాలలో గోడ పత్రికలను తొలగించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. కార్యాలయాల్లో గోడపత్రికలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయ సీనియర్ సహాయకులు ఎం.శ్రీధర్, బెలగాం పంచాయతీ కార్యదర్శి ఎం.మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

పదో తరగతి పరీక్ష కేంద్రాన్ని సందర్శించిన ఏపీ ఎస్సిపిసిఆర్ సభ్యులు సీతారాం

విశాలాంధ్ర - పొందూరు : పదోతరగతి వార్షిక పరీక్షలు జరుగుతున్న శ్రీకాకుళం జిల్లా పొందూరు మండలం కింతలి, తాడివలస పరీక్ష కేంద్రాల్ని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్(ఏపి ఎస్సిపిసిఆర్) సభ్యులు గొండు సీతారాం విద్యాశాఖ, స్త్రీ,శిశు సంక్షేమ శాఖ,జిల్లా బాలల సంరక్షణ విభాగం అధికారులు, గ్రామ సచి వాలయాల మహిళా సంరక్షణ, సంక్షేమ కార్య దర్శులుతో కలసి శుక్రవారం ఆకస్మిక పర్యటన జరిపారు. విద్యార్థులు సౌకర్య వంతంగా పరీక్షలు వ్రాస్తున్నారా, వెలుతురు, గాలి పరిపూర్ణ వంతంగా అందుతున్నాయా, మంచి నీటి సౌకర్యం, ప్రాథమిక వైద్య సదుపాయాలు కల్పిం చారా, పరీక్షలు వ్రాసేందుకు సరిపడా నిష్పత్తిలో టేబుళ్లు, కుర్చీలు సమకూర్చారా, లేదా, పరీక్ష వ్రాస్తున్న విద్యార్థులు వడ దెబ్బ వంటి అనారోగ్య పరిస్థితులు ఎదురైతే వైద్య పరంగా ఎటువంటి ముందస్తు చర్యలు చేపట్టారో అడిగి తెలుసు కున్నారు. దివ్యాంగ విద్యార్థు లెంతమంది వ్రాస్తున్నారు, వారికి కల్పించిన ప్రత్యేక ఏర్పాట్లు పైనా క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. పరీక్ష వ్రాస్తున్న సమయంలో విద్యుత్ అంతరాయం ఏర్పడితే తిరిగి పునరుద్ధరణకు విద్యా శాఖా ధికారులు, విద్యుత్ శాఖాధికారుల సమన్వ యంతో ఎటువంటి యుద్ధ ప్రాతిపదిక చర్యలు చేపడుతున్నారో అడిగి తెలుసుకున్నారు. అనంతరం రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం మాట్లాడుతూ బాలల హక్కుల పరిరక్షణ, వారి సంక్షేమంలో భాగంగా రాష్ట్రంలో పదో తరగతి పరీక్షలు వ్రాసే ఏ ఒక్క విద్యార్థి సదుపాయాలు లేమితో పరీక్ష కొల్పోకూడదన్న లక్ష్యంతో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్ పర్సన్ కేసలి అప్పారావు నేతృత్వంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో పదో తరగతి పరీక్షలను దృష్టిలో ఉంచుకొని విద్యుత్ శాఖ, ఆర్టీసీ, పోలీసు, విభిన్న ప్రతిభా వంతులు శాఖ, విద్యాశాఖ, వైద్య, ఆరోగ్య శాఖాధికారులతో సమీక్ష సమావేశాలు, అవగాహనా కార్యక్రమాలు ఏర్పాటుచేసి వారిని సమాయత్తు పరిచినట్లు చెప్పారు. దీనిలో భాగంగానే పరీక్ష కేంద్రాలను సందర్శించి లోటుపాట్లు పై ఉన్నతాధికారులకు నివేదికలు అందజేస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న ఈ పరీక్షల్లో ఏవైనా సమస్యలు, ఇబ్బందులున్నా విద్యార్థులు, వారి తల్లిదండ్రులు (ఏపీఎస్‌సీపీసీఆర్2018ఎట్‌జిమెయిల్.కాం) ఫిర్యాదులందిస్తే వీటిపై ఆయా జిల్లాల కలెక్టర్లు, పోలీసు ఎస్పీలకు ఆదేశాలను జారీ చేసేందుకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సిద్ధంగా ఉందని సీతారాం అన్నారు. ఈ పర్యటనలో పొందూరు మండల విద్యాశాఖాధికారి పి.రామరాజు, స్త్రీ,శిశు సంక్షేమ శాఖ సిడిపిఓ ఎస్.అనురాధ, పి.ఓ.ఐ.సి.మెట్ట మల్లేశ్వర రావు, పంచాయితీ సెక్రటరీలు, గ్రామ సచివాలయ మహిళా, సంక్షేమ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణి ఆంగ్ల పాఠశాలలో ప్రపంచ జల దినోత్సవం

విశాలాంధ్ర - కవిటి : మండల కేంద్రమైన కవిటిలో గల శ్రీ కళ్యాణి ఆంగ్ల పాఠశాల ఆవరణంలో శుక్రవారం ప్రపంచ జల దినోత్సవం ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణంలో జలం నీటి బొట్టు ఆకృతిలో మానవహారాన్ని చేపట్టారు. జలం యొక్క విశిష్టత వాటి ఉపయోగం గూర్చి ఉపా ధ్యాయులు విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా సీనియర్ ఉపాధ్యాయిని మని మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పాఠశాలలో ఇండ్ల వద్ద పొదుపుగా నీటిని ఉపయోగించి రానున్న భావితరాలకు నీటిని అందించే బాధ్యత మనందరిపై ఉందని తెలియజేశారు.ప్రకృతిలో ప్రతి నీటి బొట్టు చాలా జాగ్రత్తగా ఉపయోగించాలని నీటిని పునరుద్ధరించే వనరులను తయారు చేయుట ద్వారా భావితరాలకు నీటి కొరత ఉండదని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చేనేత వాడలో తమ్మినేని ఇంటింటా ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర - పొందూరు : మండల కేంద్రం పొందూరు చేనేత వాడలో ఆమదాలవలస నియోజకవర్గ వైయస్సార్సీపి ఎమ్మెల్యే అభ్యర్థి తమ్మినేని సీతారాం విస్తృతంగా ఎన్నికల ప్రచారాన్ని గురువారం సాయంత్రం నిర్వహించారు. చేనేత కుటుంబాలకు జగనన్న అందించే పథకాలే శ్రీరామరక్షగా నిలచిన విషయాన్ని ఓటర్లకు విపులంగా తెలియజేశారు. వైయస్ఆర్సీపీని గెలిపిద్దాం, ప్రభుత్వ పథకాలని కొనసాగిద్దాం అంటూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. స్పీకర్ తమ్మినేని సీతారాంకు చేనేత కార్మికులు ఘన స్వాగతం పలికారు. ఇంటింటా అభ్యర్థికి నుదుట తిలకం దిద్ది హారతులతో స్వాగతం పలికారు. దేశ రాజకీయాల్లో కని విని ఎరుగని రీతిలో ప్రభుత్వ పథకాలు అందించే జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా, తనను ఎమ్మెల్యేగా అత్యధిక మెజారిటీతో గెలిపించి మరో మారు అసెంబ్లీకి పంపాలని కోరారు. జనం రుణం తీర్చుకోవడానికి జగనన్న పథకాలు మీ అందరి వాడిగా కులం మతం ఏ పార్టీ అనేది అడగకుండా అందరి చెంతకు పథకాలు అందించే జగన్మోహన్ రెడ్డిని బిడ్డగా ఆదరించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల జడ్పిటిసి సభ్యులు లోలుగు కాంతారావు, పిఎసిఎస్ అధ్యక్షులు కొంచాడ రమణమూర్తి, కాకర్ల రాజారావు, మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు ప్రముఖ వ్యాపారవేత్త గుడ్ల మోహనరావు, రాష్ట్ర వైసీపీ వాణిద్య విభాగ్ ప్రధాన కార్యదర్శి బందారు జై ప్రతాప్ కుమార్, మార్కెట్ యార్డ్ ఛైర్మెన్ బదాన సునీల్ కుమార్, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ కిల్లాన సూర్యారావు, పొందూరు మేజర్ పంచాయితీ వైస్ ఛైర్మన్ అనకాపల్లి గోవిందరావు, కూన రవణమ్మ, రాంబిల్లి అప్పారావు, అనకాపల్లి చిన్నారావు లతోపాటు పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

యువతి వివాహానికి 'ఎమర్జెన్సీ బ్లడ్ సర్వీస్ గ్రూప్' ఆర్థిక సాయం

అభినందించిన రెడ్ క్రాస్ చైర్మన్ జగన్మోహనరావు

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేద కుటుంబానికి "ఎమర్జెన్సీ బ్లడ్ సర్వీస్ గ్రూప్" శు క్రవారం అండగా నిలిచిందని వీరి సేవలు అమూల్యమని రెడ్ క్రాస్ చైర్మన్ పి. జగన్మోహన రావు, స్టార్ క్లబ్ కోఆర్డినేటర్ ఎస్.జోగినాయుడు, సేవకులు డా.నిక్కు అప్పన్న అన్నారు. స్థానిక రాజీవ్ గృహకల్ప కాలనీలో నివాస ముంటున్న భోగి శ్రీరామమూర్తి చాలాకాలం నుండి దీర్ఘకాలిక కీళ్ళవాపు వ్యాధితో బాధపడుతూ, అనారోగ్యం పాలయ్యారని, పుట్టుకతోనే మూగ, చెవుడుతో ఉన్న తన కుమార్తె హరితకు ఈ నెల ఇరవై నాలుగున వివాహం జరగనుందని, తల్లి చిన్న దుకాణంలో పనిచేసుకుంటూ ఇంటియజమాని శ్రీరామమూర్తి, హరితను జాగ్రత్తగా చూసుకొంటూ.. చాలీ, చాలని జీతంతో కుటుంబాన్ని నెట్టుకొస్తుందన్నారు. వీరి దీన స్థితిని స్మాల్ సర్వీస్ టూ సొసైటీ ఫౌండర్ కలివరపు సూర్యప్రకాష్ ద్వారా విషయం తెలుసుకున్న ఎమర్జెన్సీ బ్లడ్ సర్వీస్ గ్రూప్ ఫౌండర్ నంది ఉమా శంకర్, ఎమర్జెన్సీ బ్లడ్ సర్వీస్ గ్రూప్ సభ్యుల దృష్టికి తీసుకువెళ్లగా, స్పందించిన సభ్యులు తలో చెయ్యి వేసి హరిత వివాహనికి సహకరించటం హర్షణీయమన్నారు. హరితకు సారిలో భాగంగా ఒక బీరువాతో పాటు, పదివేల రూపాయలను, జీన్స్ మేళా కుమార్ ఒక జత బట్టలను అందించారన్నారు. అనంతరం ఉమా శంకర్ మాట్లాడుతూ ఆపదలో ఉండేవారిని ఆదుకోవాలని, అడిగిన వెంటనే ఆదుకున్న ఎమర్జెన్సీ బ్లడ్ సర్వీస్ గ్రూప్ సభ్యులకు పేరుపేరునా ధన్యవాధాలన్నారు. అలాగే లాస్య ఫౌండేషన్ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వీధి ప్రసాద్ అయ్యప్ప గురుస్వామి, స్మాల్ సర్వీస్ టు సొసైటీ కలివరపు సూర్యప్రకాష్, సభ్యులు జామి కిరణ్ కుమార్, శ్రీ ధర్మ శాస్త్ర సన్నిధానం ట్రస్ట్ పాలకొండ ప్రశాంత్, మదర్స్ లవ్ సుప్రజా రౌతు, జిల్ సత్య సాయి, జాడ సాయి, లైన్స్ బ్లడ్ బ్యాంకు మేనజర్ కె. సునీల్, విజయశ్రీ బ్లడ్ బ్యాంకు మేనేజర్ డి.శ్రావణ్, రెడ్ క్రాస్ సభ్యులు జి. పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఆధునిక సాంకేతిక విధానాలు నేర్చుకోవాలి

విశాలాంధ్ర - నరసన్నపేట : ప్రస్తుత ఆధునిక యుగంలో విద్యార్థులు అందుబాటులోకి వస్తున్న నూతన సాంకేతికత విధానాలను నేర్చు కోవాలని, అప్పుడే ఉపాధి అవకాశాలు మెరుగు పడతాయని జంతు శాస్త్ర విషయ నిపుణులు సుసరాపు సతీష్ అన్నారు. శుక్రవారం స్థానిక పద్మావతి డిగ్రీ కళాశాలలో జువాలజీ విభాగం 'రీసెంట్ ట్రెండ్స్ ఇన్ జువాలజీ- ఇన్నోవేషన్స్ ఛాలెంజెస్ అండ్ అపర్చ్యునిటీస్' అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ విద్యార్థులు పరిశోధనల వైపు దృష్టి సారించాలని పిలుపు నిచ్చారు. జీనోమిక్స్ రంగంలో విస్తృత అవకాశాలు అందుబాటులో వున్నాయని తెలిపారు. రోగుల్లో యాంటిబయోటిక్స్ నిరోధకతకు ఎంతో ప్రాముఖ్యత వుందన్నారు. దానిపై సవివరమైన అధ్యయనాలు ఇప్పటికీ ఎన్నో జరిగాయని, మరెన్నో జరగాల్సిన అవసరం వుందని, డి.ఎన్.ఏ మరమ్మత్తులు, వ్యాధులు సంక్రమించేందుకు కారణాలు, పరిష్కారాలు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరక్టర్, సిహెచ్.దుర్గాప్రసాద్, ప్రిన్సిపాల్, రమణమూర్తి, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రతీ నీటి బిందు కూడా జీవనానికి మూలం

జూనియర్ సివిల్ జడ్జి ప్రసన్నలత

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : ప్రతీ నీటి బిందు కూడా జీవనానికి మూలమని, విద్యార్థులు నీరు ద్వారా పంటలు పండుతాయని తద్వారా ఆహారం లభిస్తుందని, నీటి ద్వారా శారీరక, గృహ, పరిసరాల శుభ్రతలు జరుగుతాయని జలమే జీవనమని నీరు లేకుండా భూమి పై జీవులకు మనుగడ లేదని స్థానిక మండల న్యాయసేవా సంఘం అధ్యక్షురాలు, జూనియర్ సివిల్‌జడ్జి బి.ఎం.ఆర్. ప్రసన్నలత అన్నారు. శుక్రవారం ప్రపంచ జలదినోత్సవం సందర్భంగా స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ స్వీయ నియంత్ర పాటిస్తూ నీటిని వృథా కాకుండా చూడాలని, రాబోయే తరాలకు భూగర్భ జలాలను నిలువ ఉండేలా జాగ్రత్త తీసుకోవాలని తెలిపారు. నీరు యొక్క విలువ కోసం ఇటువంటి ఒక ప్రత్యేక రోజును పాటిస్తున్నామని, అంటే నీరు ఎంతో విలువైనది అని తెలిపారు . ప్రస్తుతం కొన్ని సందర్భాలలో నీటిని కొనుక్కుంటున్నామని, అలంటి ఇబ్బంది రాకుండా విద్యార్థులు ప్రతీ ఒక్కరు కూడా వారి ఇంటివద్ద, పాఠశాల వద్ద నీటిని పొదుపుగ వాడి తరువాత తరాల వారికి కూడా నీటిని అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి ఎస్. అప్పలరాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి. గోవిందరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

భారత రాజ్యాంగంపై విధ్యార్థులు అవగాహన కలిగి ఉండాలి

విశాలాంధ్ర - నరసన్నపేట : భారతదేశ రాజ్యాంగంపై విద్యార్థులు అవగాహన కల్గివుండాలని ఎల్.వి.ఆర్ డిగ్రీ కళాశాల పొలిటిక్స్ అధ్యాపకులు, డి.కోటేశ్వరరావు అన్నారు. శుక్రవారం మండలంలో సత్యవరం గ్రామంలో ఐదవ రోజు ఎల్.వి.ఆర్ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఎన్.ఎస్.ఎస్ శిబిరంలో భాగంగా సోషల్ అవేర్‌నెస్ హౌస్ హోల్డ్ సర్వే ఇంటి ఇంటికీ నిర్వహించారు. అనంతరం ప్రపంచ నీటి దినోత్సవం సంధర్భంగా కళాశాల ప్రిన్సిపాల్, ఎం.ప్రసాదరావు మాట్లాడుతూ రానున్న రోజుల్లో నీటి కోసం యుద్ధాలు జరిగే పరిస్థితులు ఏర్పడతాయని, నీటిని ఎంత పొదుపుగా వాడితే నీటిని ఆదా చేసినట్లేనని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పివో, పాగోటి మోహనరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

నీటిని పొదుపుగా వాడండి

విశాలాంధ్ర - లావేరు/రణస్థలం : ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా శుక్రవారం లావేరు మండలం అదపాక ఉన్నత పాఠశాలలో ప్రపంచ జల దినోత్సవ కార్యక్రమం గొంటి గిరిధర్ ఆధ్వర్యంలో ఉపాధ్యా యులు నిర్వహించారు. ఈ సందర్భంగా నీటి యొక్క ప్రాధాన్యతని, సంరక్షణ బాధ్యతని విద్యార్థులకు తెలియజేశారు. కార్యక్రమానికి పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు నీలంరాజు కృష్ణారావు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్ మాట్లాడుతూ పర్యావరణాన్ని కలుషితం కాకుండా చూడడం ద్వారా, మొక్కలు నాటడం ద్వారా, నీటి వనరులను సద్వినియోగం చేసుకోవడం ద్వారా భవిష్యత్ తరాలకు నీరు అందుబాటులో ఉండే విధంగా చేయాలని పిలుపునిచ్చారు. జన విజ్ఞాన వేదిక పర్యావరణ కమిటీ జిల్లా కన్వీనర్ అగతముడి వాసుదేవరావు మాట్లాడుతూ భూగర్భ జలాలు ఇంకిపోకుండా నీటి వనరులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. స్టాఫ్ సెక్రటరీ మరియు జన విజ్ఞాన వేదిక పూర్వ జిల్లా నాయకులు పుట్టా ఉదయ్ కుమార్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఏర్పడుతున్న నీటి సమస్యని ప్రస్తావించి నీటి ఎద్దడి లేకుండా చేపట్టాల్సిన చర్యలను వివరించారు. జన విజ్ఞాన వేదిక స్థానిక నాయకులు బొడ్డేపల్లి జగన్నాథ రావు, గుంటుకు మురళీలు మాట్లాడుతూ నీటి కొరత సమస్యకు పరిష్కారంగా విద్యార్థిని విద్యార్థులు పుట్టినరోజు తదితర శుభకార్యాల సందర్భంగా మొక్కలు నాటాలని, నీటి ఆవశ్యకతని తల్లిదండ్రులకు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయులు ఎన్వి రమణ, సీనియర్ ఉపాధ్యాయులు పి లక్ష్మణరావు, జి రుద్ర ప్రతాప్, పి లక్ష్మి, ఎస్ రాజేశ్వరి, ఈ ఉమారాణి, గొర్లే నరేంద్ర, విద్యార్థిని విద్యార్థులు సాయి కార్తీక్ పి ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉంటా

స్వతంత్ర అభ్యర్థి సనపల సురేష్ కుమార్

విశాలాంధ్ర - ఆమదాలవలస : ఆమదాల వలస నియోజకవర్గ అభి వృద్ధికి, యువతకు ఉపాధి కల్పనకు పట్టుబడి ఉంటా నని రానున్న ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయనున్న సనపల సురేష్ కుమార్ అన్నారు. గురువారం బూర్జ లో విలేకరులతో మాట్లాడుతూ ఆమదాలవలస అభివృద్ధిలో వెనుక బాటుతనాని కి కారకులైన వారిపై పోరాటం చేస్తానని ప్రజలు అవకాశం ఇచ్చి ఆదరిస్తే అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళ్తానని హామీ ఇచ్చారు. కుటుంబ రాజకీయాలు నేపథ్యంలో వారి అనుయాయులు అభివృద్ధి తప్ప నియోజ కవర్గ అభివృద్ధి పై గత పాలకుల దృష్టి సారించ లేదని విమర్శించారు. ఉత్కృష్టమైన రాజకీయ వ్యవస్థలో ప్రజాస్వామ్య పరిరక్షణ దిశగా పని చేయాలే గాని కుటుంబాల అభి వృద్ధికి పాటు పడరాదని హితవు పలికారు. కుటుంబ రాజకీ యాలకు స్వస్తి పలికి స్వచ్ఛమైన పాలన అందరికీ అందించి వారి కష్టాలు తీర్చే విధంగా పని చేస్తా నన్నారు. ఏ పార్టీ పైన నాకు ద్వేషం లేదని ప్రజల నుంచి వచ్చి న మద్దతు సహించలేని కొందరు నాపై కుట్రలు పన్నుతున్నారని ఆవేదన చెందారు. అందరి సహకారంతో వాటిని ఎదుర్కొ నేందుకు తాను సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు. రానున్న ఎన్నికల్లో స్వతంత్ర అభ్య ర్థిగా పోటీ చేసేందుకు అందరి సహకారం కావాలని అభ్యర్థించారు.

ఉమ్మడి అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పనిచేద్దాం

సమన్వయ కమిటీ సమావేశంలో నిర్ణయం

విశాలాంధ్ర - ఆమదాలవలస : ఉమ్మడి అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పని చేద్దాం అని సమన్వయ కమిటీ సమావేశంలో నాయకులు తీర్మానించారు. బిజెపి జనసేన తెలుగు దేశం సమన్వయ కమిటీ సమావేశంలో శుక్ర వారం మాట్లాడారు. రాష్ట్రంలో అరాచక పాలన అంత మొందించేందుకు అధి నాయకులు తీసుకునే సమిష్టి నిర్ణయానికి అంత కట్టు బడి ఉండాలని టిడిపి జిల్లా అధ్యక్షులు నియోజకవర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కూన రవికుమార్ అన్నారు. వైసిపి దుష్ట పాలనకు చరమగీతం పాడి రాష్ట్ర ప్రజలకు విముక్తి కల్పించుదామని తెలిపారు. బిజెపి ప్రతినిధి పేడాడ సూరపు నాయుడు మాట్లా డుతూ అధికార పార్టీ విధానాలపై ప్రజలు విసుగు చెంది ఉన్నారని ఎన్నికలు ఎప్పుడు వచ్చినా తరిమి కొట్టేందుకు ఎదురు చూస్తు న్నారని అన్నారు. ఉమ్మడిగా మనః స్పర్థలు వీడి అభ్యర్థి రవికుమార్ గెలుపు కోసం కష్ట పడి పని చేద్దాం అన్నారు. గ్రామస్థాయిలో ఉన్న బిజెపి కార్యకర్తలంతా సమన్వయంతో ముందుకు రావాలని అభ్యర్థించారు. జన సేన ప్రతినిధి రామ్మోహన్ రావు మాట్లాడు తూ ఉమ్మడి మేనిఫెస్టో అమలుపై ఇంటింటా ప్రచారం చేసి మద్దతు కూడగట్టా లన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ఉమ్మడి అభ్యర్థి రవికుమార్ విజయం తప్పనిసరి అని అన్నారు. రాష్ట్ర ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్రంలో జన సేన టిడిపి బిజెపితో కలిసి పోటీ చేయ డానికి ఎన్డీఏ లో చేరామని తెలిపారు. కార్య క్రమంలో జన సేన బిజెపి టిడిపి అభ్యర్థులు సమన్వయంగా వ్యవహరించి అభ్యర్థిని గెలి పించుకునేందుకు తగిన వ్యూహాన్ని పై చర్చిం చారు. అందరి లక్ష్యం గెలుపు అనే అంశంతో ముందుకు సాగుదామననారు. అలాగే గ్రామా ల వారీగా ప్రచార కార్యక్రమాలను కమిటీ నిర్ణ యాలు మేరకు కొన సాగిద్దామని అన్నారు. అన్ని పార్టీల నాయకులు కార్యకర్తలు అభి మానులు కండువాలు మార్చుకొని సంఘీ భా వం తెలిపారు. మాజీ ఎమ్మెల్సీ విశ్వ ప్రసాద్, పిసిని చంద్రమోహన్, పాత్రుని పాపారావు, తదితరులు కలసి పనిచేద్దామని ఏకగ్రీవ తీర్మానానికి ఆమోదం తెలిపారు. రమేష్, విద్యాసాగర్, చంద్రశేఖర్, గౌరీపతి, కోరు కొండ రమణ, నాలుగు మండలాల సర్పం చులు ఎంపీటీసీ సభ్యులు వివిధ కమిటీల ప్రతినిధులు కార్యకర్తలు సమావేశంలో పాల్గొన్నారు. ఇప్పటివరకు జనసేన టిడిపి ప్రచారంలో ఉమ్మడిగా పనిచేస్తున్నప్పటికీ అందులో కూడా ఒక వర్గం ఈ సమావేశానికి డుమ్మా కొట్టిందని చర్చించు కుంటున్నారు. బిజెపి లోని ఒక వర్గం సమావేశానికి హాజరు కాలేదు. దీనిపై లోలోన అంత ర్గత చర్చ జరు గుతుంది. ఇదిలా ఉండగా మాజీ జెడ్పీటిసి రాష్ట్ర పంచాయితీరాజ్ చాంబర్ ఉపాధ్య క్షులు ఆనెపు రామకృష్ణ డయాస్ పైకి ఆహ్వా నం లేకపోవడంతో సమావేశం మధ్యలో వెనుదిరిగారు.

బిసి కాలనీలో ఇంటింటా ప్రచారం చేసిన తెదేపా నాయకులు

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : సంతబొమ్మాళి పంచాయతీలోకల బిసి కాలనీలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఆధ్వర్యంలో శు క్రవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సంద ర్భంగా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్ష, కార్యదర్త జీరు భీమారావు, రెడ్డి అప్పన్న మాట్లా డుతూ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి, కింజరాపు అచ్చంనాయుడు, రామ్మోహన్ నాయుడు ఎమ్మెల్యే, ఎంపీ హయాంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు ఎన్నో చేశారని, అలాగే రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం ప్రభుత్వాన్ని అధికారంలోకి వచ్చేందుకు అందరము సైనికుల్లా పనిచేయాలని వారు అన్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తే చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాల కరపత్రాలను ఇంటింటా అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కూచెట్టి కాంతారావు, మెండ అప్పారావు, సూరాడ ధనరాజు, కర్రి విష్ణుమూర్తి సురాడ దాసురాజు, ఎన్ని గౌరినాయుడు, ఎన్ని నాగేశ్వరరావు, ఎన్ని డిలేశ్వరవు, సవ్వాన ప్రసాద రావు, చింతాడ భీమారావు, ఎంపల్ల జోగారావు, ధూపాన కృష్ణారావు, ఐటిడిపి నాయుకులు కూచెట్టి భాను, బెండి అరుణ్ తో, పాటు మండల పంచాయతీ ముఖ్యనాయకులు, తెలుగుయువత, ఐటిడిపి, తెలుగుమహిళ కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రామాలలో వైసీపీ ప్రచారం

విశాలాంధ్ర - కవిటి : మండలంలోని నెలవంక, కపాసుకుద్ది గ్రామాలలో వైసిపి పార్టీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.వైయస్సార్సీపి ఇచ్ఛాపురం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి, జిల్లా పరిషత్ చైర్పర్సన్ పిరియా విజయ సాయిరాజ్ నెలవంక,కపాసుకుద్ధి గ్రామాలలో ఇంటింటికి వెళ్లి వైయస్సార్సీపి ఐదేళ్లలో అందించిన సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలు గూర్చి వివరించారు.మళ్లీ సంక్షేమ పథకాలు రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే రాష్ట్ర ముఖ్యమంత్రిగా మళ్లీ జగన్మోహన్ రెడ్డిని ఎన్నుకోవాలని కోరారు. రాబోయే ఎన్నికలలో వైయస్సార్ పార్టీ ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న పిరియా విజయ,ఎంపీగా పోటీ చేస్తున్న తిలకను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి కడియాల ప్రకాష్,నెలవంక సర్పంచ్ గౌతమి కుమార్ మోహన్ రెడ్డి,ఆర్ బి కే చైర్మన్ దువ్వు కృష్ణారెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ ఎలమంచి నీలయ్య,కాపాసుకుద్ది సర్పంచ్ వసుపల్లి దమయంతి,ఎంపీటీసీ సభ్యులు దుక్క దుదమ్మ, తడక పార్వతి, పీఎం తిలక్, కాయ భీమసేన్,కర్రి ధనుంజయ, బాలయ్య,ఈరోతు ఇందు శేఖర్ వర్మ, వైయస్సార్సీపి నాయకులు,కార్యకర్తలు,గ్రామా పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

సుబ్రహ్మణ్యపురంలో టీడీపీలోకి చేరికలు

విశాలాంధ్ర - జలుమూరు : మండలం సుబ్రహ్మణ్యపురంలో శుక్రవారం వైసీపీ నుంచి టీడీపీలోకి పలు కుటుంబాలు చేరారు. ఎమ్మెల్యే అభ్యర్థి బగ్గు రమణమూర్తి ఆధ్వర్యంలో.. వీరికి పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. మాజీ సర్పంచ్ కూన సత్యం, వార్డు సభ్యులతో పాటు పలువురు స్థానిక గ్రామస్తులు టీడీపీలో చేరిన వారిలో ఉన్నారు. జగన్మోహన్ రెడ్డి పరిపాలనపై విసుగెత్తి టీడీపీలో చేరినట్లు వారు తెలిపారు.

కోడ్ ఉల్లంఘనలపై కేసులు నమోదు చేయాలి : జిల్లా ఎన్నికల అధికారి మనజీర్ జిలానీ సమూన్

విశాలాంధ్ర - శ్రీకాకుళం : ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఖచ్చితంగా అమలు చేయాలని, కోడ్ ఉల్లంఘనలపై దృష్టి పెట్టి కేసులు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి మనజీర్ జిల్లాని సమన్ ఆదేశించారు. విధుల్లో నిర్లక్ష్యం ప్రదర్శించే అధికారులు, సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని హెచ్చ రించారు. నోడల్ అధికారులు, రిటర్నింగ్ అధి కారులు, ఎంసిసి అమలు బృందాలతో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. క్షేత్రస్థాయిలో కోడ్ ఉల్లంఘన సంఘటనలకు స్థానిక అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఎంసిసి, ఎన్నికలకు సంబంధించిన అన్ని రకాల బృందాలు సంబంధిత ఆర్ఓ క్రిందనే పనిచేయాల్సి ఉంటుందని తెలిపారు. ఎన్నికలకు సంబంధించి సువిధ వెబ్సైట్, యాప్ ల ద్వారా మాత్రమే అను మతులు జారీ చేయాలని, అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో సుమారు 19 రకాల అనుమతులను జారీ చేస్తారని, ఆయా రాజకీయ పార్టీలు, పోటీ చేసే అభ్యర్థులు ఈ అవకాశాన్ని ఆన్లైన్ ద్వారా వినియోగించుకోవాలని తెలిపారు. ఎన్నికల సభలు, సమావేశాలు, ర్యాలీలు, ప్రదర్శనలు, ప్రచారం, వాహనాలు తదితర అన్నిటికీ అనుమతులు తప్పక అవసరమని, దరఖాస్తు చేసిన వెంటనే వీలైనంత త్వరగా అనుమతులు జారీ చేయాలని ఆదేశించారు. ఇంటింటి ప్రచారానికి కూడా అనుమతి ఉండాలని స్పష్టం చేశారు. ప్రభుత్వం నుంచి జీతం, వేతనం, లేదా గౌరవ భృతి తీసుకొనే ప్రతీ ఒక్కరికీ నియమావళి వర్తిస్తుందని, వారు రాజకీయ పార్టీల కార్య కలాపాల్లో, ప్రచారాల్లో పాల్గొనకూడదని స్పష్టం చేశారు. ఎన్నికల సిబ్బందికి అవసరమైన రవాణా వాహనాలను సమకూర్చడంలో జాప్యం చేయ రాదని జిల్లా రవాణా శాఖ అధికారిని ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన అన్ని నివేదికలు నాలుగు రోజుల్లో పూర్తిస్థాయిలో అందజేయాలని, పోస్టల్ బ్యాలెట్ విధానంపై ఉద్యోగులందరికీ సూచనలు ఇవ్వాలన్నారు. ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు స్వీప్ కార్య క్రమాలను ముమ్మరం చేయాలని, గడిచిన ఎన్నికల్లో ఓటింగ్ తక్కువగా నమోదైన గిరిజన ప్రాంతాలతో సహా రానున్న వారం రోజుల్లో స్వీప్ కార్యక్రమాలను చేపట్టి వచ్చే ఎన్నికల్లో కనీసం మూడు నుంచి ఐదు శాతం ఓటింగ్ పెరిగేలా కృషి చేయాలని చెప్పారు. పోలింగ్ పర్సనల్ మేనేజ్మెంట్ సిస్టంలో సిబ్బంది వివరాలను ఎడిట్ చేసేందుకు చివరి అవకాశం ఇస్తున్నామని అన్నారు. ఓటర్ కార్డుల పంపిణీ శత శాతం పూర్తి కావాలని, సి విజిల్ బృందాలు అప్రమత్తంగా ఉండాలని, అన్ని టీములు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎం నవీన్, టెక్కలి సబ్ కలెక్టర్ నూరుల్ కమర్, సహాయ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, జిల్లా రెవెన్యూ అధికారి ఎం గణపతి రావు, ఆర్డీవో సిహెచ్. రంగయ్య, డిఆర్డిఏ పీడీ కిరణ్ కుమార్, ఐసిడిఎస్ పీడీ బి.శాంతి శ్రీ, జీఎస్టి అసిస్టెంట్ కమిషనర్ రాణీ మోహన్, సిపిఓ ప్రసన్న లక్ష్మి, లీడ్ బ్యాంకు మేనేజర్ సూర్య కిరణ్, డిటిసి చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా ఆడిట్ అధికారి సుల్తానా, సెబ్ అధికారి తిరుపతి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ సుబ్బారావు, ఔషధ నియంత్రణ శాఖ ఏడీ చంద్రరావు, గ్రామ వార్డు సచివాలయాల నోడల్ అధికారి వాసుదేవరావు, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి కె.చెన్న కేశవరావు, డీపీవో వెంకటేశ్వర్లు, గడ్డెమ్మ, చల్లా ఓబులేసు, నగేష్, చిట్టి రాజు, తదితర అధికారులు హాజరయ్యారు.

ప్రచారాలకు అనుమతులు తప్పనిసరి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజిర్ జిలాని సమూన్

విశాలాంధ్ర - శ్రీకాకుళం : జిల్లాలోని ఆయా నియోజకవర్గాల్లో నిర్వహిస్తున్న వివిధ రాజకీయ పార్టీల ప్రచారాలకు అనుమతులు తప్పనిసరిగా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజిర్ జిలాని సమూన్ శుక్రవారం వెల్లడించారు. నియోజకవర్గాల్లో నిర్వ హిస్తున్న సమావేశాలకు, లౌడ్‌స్పీకర్లకు అనుమతులు తప్పని సరిగా ఉండాలన్నారు. తాత్కాలికంగా పార్టీ కార్యాలయం ఏర్పాటు చేసినా, ప్రచారాలకు వినియోగించే వాహనాలకు, వీధుల్లో నిర్వహించే సమావేశాల లౌడ్‌స్పీకర్స్, సభా వేదిక / బారికేడ్ లు ఏర్పాటు చేసినా, అంతర్జి ల్లాలలో తిరిగే వాహనాలు, ఇంటింటా ప్రచారానికి, ర్యాలీలకు అనుమ తులు తీసుకోవాలని చెప్పారు. అభ్యర్థులు ఒక వాహనానికి నియోజకవర్గంలో తిరగడానికి తీసుకున్న అనుమతి ఆ నియోజకవర్గంలో తిరగడానికి మాత్రమే ఆ వాహనాన్ని వినియోగి ంచాలన్నారు. లౌడ్‌స్పీకర్స్ తో ఉన్న వాహనాలకు, పాంప్లేట్స్ (కరపత్రాలు) పంపిణీకి, బేనర్లు, పార్టీ జెండాలు పెట్టేందుకు, పోస్టర్లు, హోర్డింగ్ లు ఏర్పాటు చేయాలన్నా అనుమతులు తప్పనిసరిగా ఉండాలని స్పష్టం చేశారు. ఆన్ లైన్ లో అనుమతులు కావాలంటే 48 గంటలు ముందు సువిధలిలో ఏప్ లో గాని, ఆఫ్ లైన్ లో సంబంధిత రిటర్నింగ్ అధికారికి దరఖాస్తు చేసి 24 గంటల్లో అనుమతి పొందవచ్చున్నారు. ఆయా రాజకీయ పార్టీలు గమనించి పార్టీకి సంబంధించిన ఏ కార్యక్రమానికైనా అనుమతులు తప్పనిసరిగా ఉండాలని స్పష్టం చేశారు.

మరమ్మతులకు నోచుకోని వంశధార కాలువ షటర్లు



విశాలాంధ్ర - జలుమూరు : మండలంలోని పెద్దదూగాం వద్ద వంశధార ప్రధాన ఎడమ కాలువపై గల షట్టర్ మరమ్మతులకు నోచుకోక పోవడంతో శివారు, మెట్ట ప్రాంత ఆయకట్టుకు నీరందడంలేదు. ప్రధానంగా షట్టరు పాడ వడంతో కిందికి దించేందుకు వీల్లేకపోవడంతో దిగువకు నీరు పోతోంది. దీంతో పెద్దదూగాం, కరవంజ, వెలుసోద, జలుమూరు మెట్ట ప్రాంతాలకు ఏటా వర్షాకాలంలో సైతం అగచాట్లు తప్పడం లేదని స్థానికులు అంటున్నారు.

భావితరాలకు స్ఫూర్తిగా నిలవాలి

విశాలాంధ్ర- ఎచ్చెర్ల : న్యాయ శాస్త్రం అభ్యసిస్తున్న విద్యార్థులు భావితరాలకు స్ఫూర్తిగా నిలవాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ విసి ప్రొఫెసర్ కేఆర్ రజిని అన్నారు వర్సిటీలో న్యాయ కళాశాలలో ఫ్రెషర్స్ డే కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ న్యాయవిద్యను పూర్తి చేసిన తర్వాత సమాజానికి ఉపయోగపడేలా ఉండాలి అన్నారు న్యాయవ్యవస్థకు అలాగే అంబేద్కర్ వర్సిటీకి మంచి పేరు తీసుకువచ్చారా వ్యవహరించాలన్నారు ఈ కార్యక్రమంలో వర్సిటీ రెక్టార్ ప్రొఫెసర్ బి అడ్డయ్య రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి సుజాత న్యాయ శాస్త్రం కోర్స్ కోఆర్డినేటర్ డాక్టర్ వై రాజేంద్రప్రసాద్ అధ్యాపకులు వేకేఎల్ సుజాత జి జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

క్షయ వ్యాధి నివారణకు అందరూ సహకరించాలి : డీఎంహెచ్ఓ డా. బి. మీనాక్షి

విశాలాంధ్ర - శ్రీకాకుళం : జిల్లాలో క్షయ వ్యాధి నివారణకు అందరూ సహకరించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి. మీనాక్షి పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో ప్రపంచ క్షయ నివారణ దినోత్సవంపై జిల్లా టి.బి.కంట్రోల్ అధికారి మరియు అదనపు జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. ఎం.ప్రసాదరావు. కలిసి మాట్లాడుతూ మార్చి 24న ప్రపంచ క్షయ వ్యాధి నివారణా దినోత్సవమని, ప్రపంచ వ్యాప్తంగా మానవాళిని పట్టి పీడిస్తున్న భయంకరమైన వ్యాధులలో క్షయ వ్యాధి ఒకటని అన్నారు. క్షయ వ్యాధి పట్ల సమాజాన్ని పూర్తిస్థాయిలో మరింత చైతన్యవంతం చేయుటకు ప్రభుత్వ సంస్థలతో పాటు పేరొందిన స్వచ్ఛంద సంస్థలు నడుం బిగించినట్లు వివరించారు. క్షయ వ్యాధి అంటువ్యాధి అని మైక్రో బ్యాక్టీరియా ట్యూబర్ క్లోసిస్ అనే సూక్ష్మజీవి ద్వారా ఇది సంక్రమిస్తుందని చెప్పారు. రెండు వారాలకు మించి దగ్గు, ఇతర లక్షణములు, ఆయాసం, బరువు తగ్గుట, కఫంలో రక్తం పడుట, ఛాతి నొప్పి, సాయంకాలం జ్వరం, రాత్రి నిద్రలో చెమట పట్టుట మొదలైనవి క్షయ రోగి లక్షణములు అని తెలిపారు.గతేడాదిలో 3540 కేసులు జిల్లాలో వచ్చాయని, వాటిని పూర్తిగా తగ్గించేందుకు చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. ఇందులో మొండి కేసులు 59 వరకు ఉన్నాయని, వారు ఇంటివద్దనే ఉండి ఆరు మాసాల చికిత్సను

తీసుకోవడం ద్వారా పూర్తిగా నయంచేయ వచ్చన్నారు. జిల్లాలో క్షయ వ్యాధి పీడుతుల కోసం సమర్ధవంతమైన చికిత్స అందించుటకు పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో ప్రతి 2.5 లక్షలు జనాభాకు 1 టి.బి. యూనిట్, ఏజెన్సీ ప్రాంతములలో 1.5 లక్షల జనాభాకు 1 టి.బి యూనిట్, పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో ప్రతి లక్ష జనాభాకు ఒక కఫం (కళ్లె) పరీక్షా కేంద్రం (డి.యమ్.సి- డిసిగ్నేటెడ్ మైక్రోస్కోపిక్ సెంటర్) ఏర్పాటు చేయడమైనదని అన్నారు. ఏజెన్సీ ప్రాంతాలలో 0.5 లక్షకు ఒక డి.యమ్.సి అందుబాటులో ఉన్నాయన్నారు. జిల్లాలో 09 టి.బి.యూనిట్లు, 93 కఫము పరీక్షా కేంద్రాలు (డి.యమ్.సి) లు ఏర్పాటు చేసి సేవలు అందించడం జరుగుతోందని వివరించారు. 2018 నవంబరులో ఆర్.టి.పి.సి.ఆర్ 33 మెషిన్లను జిల్లాకు మంజూరు చేయడం జరిగిందని, ఈ మిషన్ ద్వారా డ్రగ్ రెసిస్టెంట్ టిబిని 2 గం.లలో నిర్ధారించవచ్చని స్పష్టం చేశారు. ఈ మిషన్ల ద్వారా ఖచ్చితత్వంతో కూడిన పరీక్ష ఫలితాలను త్వరితగతిన పొందవచ్చునని తెలిపారు. ఈ పరీక్ష ఉచితంగా చేయబడునని, ప్రతి ప్రైవేటు ఆసుపత్రిలో గుర్తించిన క్షయవ్యాధిగ్రస్తులను కూడా జిల్లా క్షయ నివారణ కార్యాలయం సిబ్బంది వెళ్ళి వారి యొక్క వివరములు తెలుసుకొని కేసుని నమోదు చేయటం జరుగుతున్నదని, గుర్తించిన వారికి ఉచితంగా మందులు ఇవ్వడం జరుగు తుందని అన్నారు. టి.బి. అండ్ హెచ్.ఐ.వి ప్రతి ఒక్క అనుమానిత క్షయ తప్పనిసరిగా హెచ్.ఐ.వి. పరీక్ష చేయించుకోవాలని, అదే విధముగా హెచ్.ఐ.వి. కఫం పరీక్షలు చేయించుకోవాలన్నారు. యస్.టి.ఇ.పి., ఎ.పి. శాక్స్ సమన్వయంతో పరీక్షలు నిర్వహించుట జరుగుచున్నదని చెప్పారు. హెచ్.ఐ.వి. ఎయిడ్స్ సోకిన రోగికి టి.వి. వ్యాధి సోకడానికి అధికమైన అవకాశాలు ఉండడమే గాక హెచ్.ఐ.వి. ఎయిడ్స్ రోగులు ఎక్కువగా క్షయ వ్యాధితో మరణిస్తున్నారని, కావున హెచ్.ఐ.వి. పరీక్షలు ప్రతి ఐ.సి.టి.సి. నందు ఉచితముగా చేసుకోవాలని ఆమె కోరారు. షుగరు, కేన్సర్ పేషెంట్లు, స్టెరాయిడ్ వాడే పేషెంట్లు, అల్కాహాలిక్ సేవించే వారికి టి.బి. తొందరగా వస్తుందని తెలిపారు. ప్రస్తుతం హెచ్.ఐ.వి. పెషెంట్స్ అందరికీ సి.బి. నాట్ ద్వారా పరీక్ష చేయడం జరుగుతుందని చెప్పారు. 2025 నాటికి క్షయ వ్యాధిని పూర్తిగా పారద్రోలడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. ప్రతి ఒక్కరూ టిబి నివారణకు కృషి చేయాలన్నారు.

టికెట్ దక్కని కలమట వర్గీయులు నిరసనలు...

విశాలాంధ్ర - కొత్తూరు : పాతపట్నం టీడీపీ టికెట్ దక్కని మాజీ ఎమ్మెల్యే కలమట వెంకట రమణామూర్తి ఆ పార్టీ వర్గీయులు నిరాశనలు చేపట్టారు. నాలుగు రోడ్లు కూడలిలో అంబేడ్కర్ విగ్రహం వద్ద పార్టీకి నమ్మి, పార్టీ పిలుపు మేరకు అన్ని కార్ర్యమాలూ ను నిర్వహించిన కలమట ను కాదని వేరే వారికి పార్టీ టిక్కెట్ ఇవ్వడం పట్ల నినాదాలు చేస్తూ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు టిక్కెట్ మార్చాలి లేకుంటే పరిణామాలు తీవ్రంగా ఉంటాయాని హెచ్చిరించారు ఈ నిరసన కార్యక్రంలో టీడీపీ మండల కమిటీ అధ్యక్షులు పాత్రుకొండ మోహన్ రావు పార్టీ బూత్ కమిటీ కన్వీనర్ నెల్లి అచ్చుతరావు, పార్టీ నాయకులు జి.కమలాకర్, రామకృష్ణ, సర్పంచ్ లోతుగెడ్డ భగవాన్ నాయుడు, ఏ.మాధవ్‌రావు జి.సోమేష్ రావు, జి.ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వాడకానికి తగ్గిద్దాం పర్యావరణాన్ని రక్షించుకుందాం

ఎన్.ఎస్.ఎస్ పీఓ ఎన్.రామకుమార్

విశాలాంధ్ర - మందస : ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించుకుని పర్యావరణం రక్షించుకుందామని జూనియర్ కళాశాల ఎన్.ఎస్.ఎస్ పీ ఓ ఎన్.రామ కుమార్ అన్నారు. శాతవాహన జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ప్రత్యేక సేవా శిబిరంలో భాగంగా శుక్రవారం,చిన్నకేశుపురం గ్రామంలో ప్లాస్టిక్ నివారణ పై అవగాహన మరియు ర్యాలీ, కరోనా నివారణ తీసుకోవలసిన జాగ్రత్త చర్యలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యం దెబ్బతిని రాబోయే రోజులలో అనేక హానికర ప్రభావాలను ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. వీలైనంతవరకు ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలన్నారు. మంచి ఆరోగ్యానికి, రోగాలు దరిచేరకుండా ఉండడానికి మంచి ఆహారం అవసరమని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ బి.దుదిష్టి నాయుడు, గ్రామస్తులు ఎం.సోమేశ్వరరావు, ఎం.ధర్మారావు, ఎం.దుర్యోధన, లెనిన్ మాస్టారు, డి.దేసయ్య, బొడ్డు.విజయ్ కుమార్, ఎం.కోదండరావు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పోలీస్ ఆర్థిక సాయం

విశాలాంధ్ర - ఆమదాలవలస : ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కొత్తూరు సురేష్ కానిస్టేబుల్ కుటుంబానికి ఆముదాలవలస సర్కిల్ పరిధి సీఐ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా సిఐ దివాకర్ యాదవ్ మాట్లా డుతూ ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాన్ని మానవతా దృక్పథంతో ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నామని తెలిపారు. బూర్జ పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్ గా పని చేస్తున్న సురేష్ ఎంతో సౌమ్యని మార్చి 1వ తేదీన విధి నిర్వహణలో ఉండగా ప్రమాద వశాత్తు మృతి చెందిన విషయం విధితమే అన్నారు. సర్కిల్ పరిధిలోని సిబ్బంది సహా య సహకారంతో ఆ కుటుంబానికి లక్ష రూపాయలు ఆర్థిక సాయం అందిస్తున్నా మని దివాకర్ యాదవ్ వివరించారు. ఇటువంటి సంఘటనలు జరిగినప్పుడు పోలీస్ కుటుంబ సభ్యుల మంతా ఒకరిని ఒకరు ఆదుకోవాలని తెలిపారు. ఆయన తోపాటు ఎస్సై వెంకటేశ్వరరావు సిబ్బంది ఉన్నారు.

వైకాపాను వీడి టీడీపీలోకి ....

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : రాష్ట్ర తెదేపా అధ్యక్షులు, టెక్కలి శాసనసభ్యులు కింజరాపు అచ్చెన్నాయుడు సమక్షంలో శుక్రవారం స్థానిక టిడిపి కార్యాలయంలో టెక్కలి నియోజక వర్గం నందిగాం మండలం పెద్ద తామరా పల్లి పంచాయతీ మద్దిలోడుపేట గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీకి చెందిన కార్యకర్తలు, నాయకులు టిడిపిలో చేరారు. వీరికి అచ్చెన్నాయుడు పార్టీ కండువ వేసి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో మద్దిలోడుపేట గ్రామం నుండి కొంకి సింహాచలం, కొంకి శ్రీరాములు, కొంకి త్యాగారావు, కొంకి సత్యం, కొంకి ఈశ్వరరావు, కొంకి మేఘనాదం, కొంకి బాలకృష్ణ, లావేటి ప్రశాంత్, గొండి హేమారావు వీరితో పాటు సుమారు 20 కుటుంబాలు వైకాపా నుండి తెదేపాలో చేరారు. పగలు ప్రతీకారాలుతో నిండి ఉన్న వైకాపా పార్టీలో ఇమడలేక ప్రజలను ఆప్యాయంగా పలుకరించే కింజరాపు వారి కుటుంబంతోనే నడవాలని తెదేపాలో చేరామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షులు పినకాన అజయ్ కుమార్, పాటు మండల మరియు పంచాయతీ నాయకులు, యువనాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

పొందూరులో ఇంటింటా వైసీపీ ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర - పొందూరు : మండల కేంద్రంలో వైస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తమ్మినేని సీతారాంఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రాష్ట్ర అభివృద్ధి, జగనన్న ప్రభుత్వ పథకాలను ప్రతి ఇంటింటాఅందించే తీరును గుర్తు చేశారు. జగన్మోహన్ రెడ్డిని గెలిపిస్తే పేదరికం లేని పాలనకల్పిస్తామని హామీలు ఇచ్చారు. రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా సర్కార్ పనిచేస్తున్న దృశ్య మరోసారి అవకాశం కల్పించి పేదరికం లేని రాష్ట్రం గా అభివృద్ధికి ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. ఫ్యాను గుర్తుకు ఓటు వేసి ఆంధ్రప్రదేశ్ను ప్రగతి బాటలో నిలపాలనిఇంటింటాప్రచారంలో ఆయన కోరారు.ఈ కార్యక్రమంలోమండల ఎంపీపీకిల్లి ఉషారాణి, జడ్పిటిసి సభ్యులు లోలుగు కాంతారావు, పి ఏ సి స్ అధ్యక్షులు కొంచాడ రమణమూర్తి, మార్కెట్ యార్డ్ చైర్మన్ బాడన సునీల్ కుమార్, వైసీపీ రాష్ట్ర వాణిజ్య విభాగ్ ప్రధాన కార్యదర్శి బందారు జై ప్రతాప్ కుమార్, మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు ప్రముఖ వ్యాపారవేత్త గుడ్ల మోహన రావు, పలువురు సర్పంచులు ఎంపీటీసీలు కార్యకర్తలు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ

విశాలాంధ్ర - పొందూరు : మండలకేంద్రంలోని పలు గ్రామాలలో పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎస్పీ జిఆర్ రాధిక శుక్రవారం పరిశీలించారు. గోకర్ణపల్లి పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన డీఎస్పీ ఎన్నికలకు ఆటంకం లేకుండా చర్యలు తీసుకోవాలని ఎస్సై వై. రవికుమార్‌ను ఆదేశించారు. ఎన్నికలకు ఆటంకం కలిగించేవారిని ముందే గుర్తించి వారిపై బైండోవర్ కేసులను నమోదు చేయాలని ఎస్సైని ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల వద్ద తీసుకోవాల్సిన భద్రతా చర్యలపై నివేదిక తయారు చేయాలన్నారు. ఎస్పీతో పాటు శ్రీకాకుళం డిఎస్పీ శృతి. ఎస్సై రామచంద్రరావు తదితరులు ఉన్నారు.

కొత్తమ్మతల్లి హుండీ ఆధాయం రూ.2.59 లక్షలు

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : స్థానిక శ్రీ కొత్తమ్మతల్లి ఆలయ ప్రాంగణంలో గల ధర్మహుండీలు 42 రోజులకు లెక్కించగా రూ. 2.59.001లు ఆదాయం, శ్రీ మల్లేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో గల హుండీల నుంచి 502 రోజులకు గాను రూ. 87.165లు ఆదాయం వచ్చిందని కొత్తమ్మతల్లి ఆలయ కార్యనిర్వాహాధికారి వాకచర్ల రాధాకిష్ణ శుక్రవారం తెలిపారు. శ్రీకాకుళం దేవాదాయశాఖ సీనియర్ అసిస్టెంట్ జి.వి.బి.ఎస్. రవికుమార్ ఆద్వర్యంలో ఈ హుండీల లెక్కింపు నిర్వహించామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మన్ బోయిన మాధవి, కమిటి సభ్యులు, బెవర పుణ్యావతి, సకాలభక్తుల తిరుమలరావు, దేవాదాయ సిబ్బంది, ఆలయ అర్చకులు బి. శంకరరావు, పెద్దపాటి లక్ష్మణరావు, యూనియన్‌బ్యాంక్ సిబ్బంది, స్థానిక పోలీసులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం నియోజకవర్గ టిడిపి అభ్యర్థిగా గొండు శంకర్...

విశాలాంధ్ర - అరసవల్లి : జాబితాలో శ్రీకాకుళం అసెంబ్లీ నియోజకవర్గం టిక్కెట్ టీడీపీ సీనియర్ నాయకుడు, యువకుడు గొండు శంకర్ కి ఖరారైంది. ఈసారి ఎన్నికల్లో అన్ని స్థానాలు కూటమి కైవసం చేసుకోవాలని వ్యూహాత్మకంగా అభ్యర్థుల ఎంపిక జరుగుతోంది. ఐవీఆర్ఎస్ సర్వేను ఒకటికి రెండు సార్లు చేపట్టి వడబోసి అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ చేపట్టారు. ఈ నేపధ్యంలో యువనాయకుడైన గొండు శంకర్ కు మూడో జాబితాలో శ్రీకాకుళం నియోజకవర్గం టిక్కెట్ దక్కింది. దీంతో ఆయన స్వగ్రామమైన రూరల్ మండల కిష్టప్ప పేట వద్ద సందడి నెలకొంది. గత రెండేళ్లుగా పార్టీకి ఎనలేని సేవలందించారు. చంద్రబాబునాయుడు ఎంతో ప్రాధాన్యత ఇచ్చిన అన్న క్యాంటిన న్ను రన్ చేసి పార్టీనే ఆకట్టుకున్నారు. ఇలా అనేక రాజకీయ విశ్లేషణల మధ్య గొండు శంకర్ కు టిక్కెట్ ను హైకమాండ్ కేటాయించింది.రాజకీయాల్లో యువతను ప్రోత్సహించాలని పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు, ఆయన తనయుడు యువనాయకుడు నారా లోకేష్ తొలినుంచి చెబుతున్నారు. అందులో భాగంగా తనకు టిక్కెట్ కేటాయించారని అన్నారు. తనకు టిక్కెట్ ఇచ్చిన చంద్రబాబు, లోకేష్కు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఇక తన కుటుంబం తొలినుంచి టీడీపీతోనే కొనసాగుతుందన్నారు. అది కూడ మాజీ మంత్రి గుండ అప్పలసూర్యానారాయణ, మాజీ ఎమ్మెల్యే లక్ష్మీదేవితో ప్రయాణం సాగిందన్నారు. అందుచేత రాజకీయాల్లో నాగురువు గుండ అప్పల సూర్యా నారాయణ అని అన్నారు. ఈ ఎన్నికల్లో కూడ అప్పలసూర్యానారాయణ, లక్ష్మీదేవి ఆధ్వర్యంలోనే ముందుకు వెళ్తానని టీడీపీ అభ్యర్థి గొండు శంకర్ చెప్పారు. మా మధ్య అందరూ ఊహించినట్టు ఏలాంటి విభేదాలు లేవని శంకర్ స్పష్టం చేశారు. అప్పలసూర్యనారాయణ, లక్ష్మీదేవీలు ఇద్దరు నా తల్లిదండ్రులతో సమానమన్నారు. శ్రీకాకుళం నియోజకవర్గంలో టీడీపీకి బలమైన క్యాడర్ ఉందన్నారు. తన ప్రత్యర్థిగా ఉన్న మంత్రి ధర్మాన ప్రసాదరావును ఢీ కొని టీడీపీ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ధర్మాన సైతం ఒకప్పుడు గ్రామస్థాయి నాయకత్వం నుంచి వచ్చిన వారని గుర్తు చేశారు. తాను తొలిసారిగా పోటీ చేస్తున్న పార్టీకి ఉండే పట్టు అందరి సహాకారంతో శ్రీకాకుళం నియోజకవర్గంలో విజయధంకా మోగిస్తామన్నారు. నియోజకవర్గం గత ఐదేళ్లలో అభివృద్ధి కుంటుపడిందని స్పష్టం చేశారు. నేనే ధర్మాన కు బలమైన ప్రత్యర్థిని అవుతానని ఆశాభావం వ్యక్తంచేసారు. రానున్న రోజుల్లో పార్టీతో పాటు ఇతరులందరిని కలుపుకుంటూ పార్టీ విజయానికి కృషి చేస్తానన్నారు. వర్గపోరుకు ప్రాధాన్యత ఉండదన్నారు. జెండాలు వేరైన అజెండా ఒక్కటేనని టీడీపీ అభ్యర్థి గొండు శంకర్ స్పష్టం చేశారు.

బాధ్యతగా ఓటు వేయాలి

విశాలాంధ్ర - పొందూరు : ప్రజాస్వమ్యంపై గౌరవం కలిగిన ప్రతీఒక్కరు తమ ఓటుహక్కును విధిగా వినియోగించుకోవాలని మండల ఎంసీసీ అధికారి ఎంపీడీవో సీహెచ్ సూర్యనా రాయణ అన్నారు. మండల కేంద్రంలో ఓటు హక్కుపై నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నారు. ఓటుహక్కును దుర్వినియోగం చేసినవారికి ప్రజాస్వచ్ఛ్యంపై నమ్మకం, గౌరవం లేనట్లేనని అన్నారు. ఈ ర్యాలీలో ఆస్ఐ రాధ, ఏపీవో శ్రీనివాసరావు, రెవెన్యూ, ఉపాధి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ జల దినోత్సవం

విశాలాంధ్ర - పొందూరు : మండలం తాడివలస ఉన్నత పాఠశాలలో ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా విద్యార్థులచే చిత్ర లేఖన మరియు వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ఇన్చార్జి ప్రధానో పాధ్యాయులు గురుగుబెల్లి గోపాలరావు సైన్సు ఉపాధ్యాయులు రావాడ పాపారావు మాస్టర్ తదితరులు మార్చి 22వ ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా నీటిని పొదుపుగా వాడాల్సిన ఆవశ్యకతను వివరించారు. ప్రతీ నీటి చుక్క వృధా రాబోయే తరాలకు వ్యధ అంటూ విద్యార్థులు గీసిన చిత్రాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఐతం లో మెగా రక్తదాన శిఖరం

విశాలాంధ్ర - టెక్కలి : టెక్కలి ఆదిత్య ఇనిస్టిట్యూట్ టెఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం ఉచిత మెగా రక్త దాన శిఖరం నిర్వహించారు. ఇండియన్ రెడ్ క్రాస్, జిజిహెచ్, ఐతమ్ ఎన్.ఎస్.ఎస్ ఆద్వర్యంలో 160 మ్యూనిట్ల రక్తాన్ని సేకరించారు. ఈ శిబిరంలో కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వివి నాగేశ్వరరావు, కార్యదర్శి యల్.యల్ నాయుడు, కోశాధికారి టంకాల నాగరాజు, ప్రిన్సిపాల్ డా. ఎ.ఎస్.శ్రీనివాస్ రావు,డీన్ డా,డి. విష్ణు మూర్తి, ఎన్.ఎస్.ఎస్ పిఒ డా.బి.బలరాం, రెడ్ క్రాస్ పెంకి చైతన్య, వైద్యులు కె.శ్రీనివాస్, జోత్స్న తదితరులు పాల్గొన్నారు.

'బోరుకు మరమ్మత్తులు చేపట్టండి'

విశాలాంధ్ర - జలుమూరు : జలుమూరు మండలం కొండ పోలవలస ఎస్సీ కాలనీలో బోరు పాడ వటంతో స్థానికులు తాగు నీటికి ఇబ్బందులు పడుతున్నారు. పది రోజులుగా పరిస్థితి ఇలాగే ఉన్నా పట్టించుకునే వారే లేకుండా పోయాడని పలువురు వాపోతున్నారు. వేరే దారి లేక నేల బావుల నీటిని తాగుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా బోరు బాగుచేసి ఇబ్బందులు తీర్చాలని కోరుతున్నారు.

ఘనంగా కెరీర్ డే నిర్వహణ

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : మండలం కురుడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులు, ఉపాధ్యా యులు కెరీర్ డే ఘనంగా నిర్వహిం చారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం, యూనిషఫ్ సౌజన్యంతో శ్రీకాకుళంలో కోటబొమ్మాళి, పోలాకి, లావేరు మండలాలలో ఈ విద్యా సంవత్సరంలో 9వ తరగతి కి కెరీర్ గైడెన్స్ పై పిల్లలకు వివిధ మనోమాపన పరీక్షలు నిర్వహించి వారికి సరియైన కెరీర్ ను ఎంచుకోవడానికి పైలట్ ప్రాజెక్టు ను ప్రారంభించింది. దీనిలో భాగంగా మండలం కొత్తపల్లి జిల్లాపరిషత్ పాఠశాలలలో చదువుతున్న 9వ తరగతి విద్యార్థులు "కెరీర్ డే " ను నిర్వహించారు. నాల్గవ తరగతి పిల్లలు కవిత, కుమారిలు తమ స్కిట్ ద్వారా ప్రతి ఒక్క కెరీర్ గొప్పదే అని తెలియ జేశారు. దుర్గాప్రసాద్ ప్రీస్ట్‌గా, పూర్ణ రైతుగా, పుష్ప పోలీస్‌గా, నవ్య వైద్యురాలు గా వేషధారణలతో మెప్పించారు. పాఠశాల హెచ్ఎం సోమేశ్వర రావు మాట్లాడుతూ గైడ్ టీచర్ గా షణ్ముఖ మాస్టర్ ను ఎంచుకోవడం వల్ల ఈ ప్రోగ్రామ్ మరింత శోభిల్లింది అని కొనియాడారు. పిల్లలు ఈ కెరీర్ గైడెన్స్ ఒక కొత్త అనుభూతి ఇచ్చింది అని తమ ఆంగ్ల సంభాషణలతో హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గోవింద రావు, రాము, గౌరి, నాయుడు, దామోధర రావు మాస్టర్లు పాల్గొన్నారు.

నమ్మించి నమ్మకద్రోహం చేశారు... మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి

విశాలాంధ్ర - అరసవల్లి : అవిశ్రాంతంగా పనిచేసిందని, అభ్యర్థిని మార్చినప్పుడు ఒక్కసారైనా తమకు ఎటువంటి సమాచారం లేకుండా మార్చడం దెబ్బ కొట్టడమేనని మాజీ ఎమ్మెల్యే లక్ష్మీదేవి ఆవేదన వ్యక్తం చేశారు. నీతి నిజాయితీలకు నిలువుటద్దంగా తమకుటుంబం పని చేస్తుందని, తెలుగుదేశం పార్టీ సిద్ధాంతాలకు నమ్ముకొని ఇన్నాళ్ల రాజకీయాల్లో మంచి సాంప్రదాయాలు నెలకొల్పామన్నారు. అటువంటి తమకే ఎటువంటి సమాచారం లేక రాష్ట్ర అధ్యక్షుడు, అచ్చెన్నాయుడు వలనే ఇటువంటి మార్పు జరిగిందని ఆరోపించారు. అన్ని ఏర్పాట్లు చేసుకుంటున్న సమయంలో రాష్ట్ర పార్టీ ఇటువంటి నిర్ణయాన్ని ప్రకటించడం తమకు చాలా బాధ కలిగిస్తుందని త్వరలో తమ నిర్ణయం రాజకీయంగా తమ అనూయలతో ఆలోచించి వివరిస్తామని లక్ష్మీదేవి స్పష్టం చేశారు.

ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని వినియోగించుకోవాలి

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు విని వినియోగించుకోవాలని సంతబొమ్మాళి మండలం ఎంపీడీవో జి. ఉమాసుందరి అన్నారు. శుక్రవారం గోవిందపురం సచివాలయం పరిధిలో సురక్ష ఆరోగ్య కార్యక్రమాన్ని ఆమె పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, సురక్ష కార్యక్రమంలో ప్రజలకు ఉచితంగా వైద్య తనఖీలు చేసి, మందులు ఉచితంగా సరఫరా చేయడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా దండుగోపాలపురము పి హెచ్ సి వైద్యాధికారి డాక్టర్ సుధీర్ ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో , ఈ ఓ ఆర్ డి. ఎ. గోపాలరావు, పంచాయితి కార్యదర్శి ఎస్ డిల్లేశ్వరారావు, సూపరవైజర్ గణేష్, కామేశ్వరి, ఎ ఎన్ ఎం కళ్యాణి, పార్వతి, సచివాలయం సిబ్బంది, ఆశ కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు, వలంటీర్స్, వైద్య సిబ్బంది గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

కార్మికుడు స్థాయి నుండి ఎమ్మెల్యేగా పోటీచేసే స్థాయికి ఎదిగిన 'ఎంజీఆర్'

విశాలాంధ్ర - కొత్తూరు : టిడిపి పార్టీ అభ్యర్థిగా అసెంబ్లీకి పోటిచేయ్యాలన్న మామిడి గోవిందరావు కల ఇన్నెల్లుకు ఫలించింది గెలుపోటములు ప్రజల నిర్ణయం రాబోయే ఎన్నికల్లో పాతపట్నం నుండి టీడీపీ అభ్యర్ధిగా పోటీ చేసే అవకాశం కోసం ఎంజీఆర్ ఎంతో వ్యయ ప్రయాసాలు పడ్డారు 2014 ఎన్నికల నుండి ప్రయత్నాలు సాగించారు అప్పుడు తన గురువు శత్రుచర్ల విజయ రామరాజు కోసం వెనుకకు తగ్గేరు మరల 2019 ఎన్నికల్లో తనకు టీడీపీ సీటు రాకుండా కలమట అడ్డుపడ్డారు అని అనేక సందర్భాల్లో ఏంజిఆర్ ఆరోపించారు ఈ ఎన్నికల్లో టీడీపీ టిక్కెట్ సాధించదానికి ఎన్నో వ్య యప్రాయాసాలు పడ్డారు సామాజిక సేవా చేస్తూనే పాత పట్నం నియోజిక వర్గంలో తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకున్నారు యంజిఆర్ గతం లోకి వెళ్తే. శ్రీకాకుళం జిల్లా పారిశ్రామిక వాడ పైడి భీమవరం, శ్యామ్ ఫిస్టన్ పరిశ్రమలో ఒక కార్మికుడిగా పనిచేసిన ఎంజీఆర్ సాధారణ క్రింది స్థాయి కుట్టుంబస్తులు కార్మిక సంఘం నాయుకుడుగా గుర్తింపు తెచ్చుకున్నారు. కాలం కలిసొచ్చింది రియల్ ఎస్టేట్ వ్యాపారంతో ఆర్థికంగా ఎదిగారు పది మందికి, దేవాలయాల నిర్మాణానికి సాహాయం చేస్తూ. వితరణ శీలిగా ప్రముఖ సామాజిక వేత్తగా ప్రజల్లో పేరు తెచ్చు కున్నారు. టీడీపీ పార్టీ అధినేత నారా చంద్రాబునాయుడు, ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌లును ఎంజీఆర్ పదే, పదే కలవడం ఇవన్నీ వెరసి ఏంజి ఆర్ పై పార్టీ పెద్దలు కు ఒక సదభిప్రాయం ఏర్పడి పాత పట్నం టీడీపీ టికెట్ ఇవ్వడానికి దోహద పడింది అని రాజకీ య పరిశీలకులు విశ్లేశిస్తున్నారు.

చంద్రబాబు రాజకీయ జీవితమంతా అబద్ధాలే..

- ఎన్నికలప్పుడు అబద్ధపు హామీలు... గెలిచిన తర్వాత నయవంచన
- మంచి చేసిన జగనన్నకు ప్రతి ఇక్కరు అండగా నిలవాలి
- ఎంపీపీ ఉమామల్లేశ్వరరావు, పార్టీ అధ్యక్షుడు సత్యరాజు

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : చంద్రబాబు నోటి నుంచి వచ్చే ప్రతి మాట అబద్ధమే.. .అతని రాజకీయ జీవితమంతా అబద్దాలే... ఎన్నికల సమయంలో మోసపు హామీలు ఇవ్వడం, గెలిచిన తర్వాత ప్రజలను నయవంచన చేసి దుర్మార్గపు పాలన అందించడం ఆయనకు వెన్నతో పెట్టిన విద్య అలాంటి మోసకారి చంద్రబాబు జగనన్నను ఒంటరిగా ఎదుర్కొనే దమ్ములేక పొత్తులతో మీముందుకు వస్తున్నారని వారి మాయలో పడి మోసపోకుండా మంచి చేసిన జగనన్నను మరోసారి ఆశీర్వదించాలని మండల పరిషత్ అధ్యక్షుడు రోణంకి ఉమామల్లేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షుడు నూక సత్యరాజులు అన్నారు. శుక్రవారం మండలం హరిశ్చంద్రపురం పంచాయతీలో సర్పంచ్ గురువెల్లి కేశవరావు, ఎంపీటీసీలు పూజారి సత్యం, బగాది దివాకర్‌ల ఆధ్వర్యంలో స్థానిక కన్వీనర్లు గృహసారథులతో ఇంటింటికి వెళ్లి జగన్మోహన్‌రెడ్డి అందించిన సంక్షేమ పథకాలను వివరిస్తూ ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే నాయకులు కరపత్రాలు పంచుతూ వైఎస్సార్‌సీపీ టెక్కలి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా దువ్వాడ శ్రీనివాస్‌కు, శ్రీకాకుళం ఎంపీ అభ్యర్థిగా పేరాడ తిలక్‌లను ఫ్యాన్ గుర్తుపై

ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిని రెండవసారి ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత ప్రజలందరి మీద ఉందని వైసీపీ శ్రేణులు ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళింగ కార్పోరేషన్ డైరెక్టర్ సంపతిరావు హేమసుందరరాజు, సచివాలయ కన్వీనర్ గడ్డవలస నాగభూషణరావు, మండల విప్ బొడ్డు అప్పన్న, వైఎస్సార్‌సీపీ నాయకులు కవిటి రామరాజు, మెట్ట సింహాచలం, బమ్మిడి గణపతి, పేడాడ వెంకటరావు, సుంకరి జనార్ధనరావు, కాళ్ళ సంజీవరావు, సంపతిరావు వెంకటరమణ, గొద్దు చిరంజీవి, హనుమంతు గోవింద్, బమ్మిడి శ్రీరామ్మూర్తి, పైడి సీతారామ్ తదితరులు పాల్గొన్నారు.

మామ అల్లుళ్ల చీకటి ఒప్పందాలను బయట పెడతా

స్వతంత్ర అభ్యర్థి సువ్వారి గాంధీ

విశాలాంధ్ర - ఆమదాలవలస : మామ అల్లుళ్ల చీకటి ఒప్పందాలను ఆధారాలతో సహా త్వరలోనే బయట పెడతానని నియోజక వర్గ ఎమ్మెల్యే స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయనున్న సువ్వారి గాంధీ అన్నారు. శుక్రవారం బూర్జ గ్రామంలో ఇంటింట ప్రచారాన్ని చేపట్టారు. ఇంటింటికి వెళ్లి రానున్న సార్వత్రిక ఎన్నికలలో తనకు అంతా ఆద రించి మద్దతు ఇవ్వాలని కోరారు. మామ అల్లుళ్ల ను గెలిపించి నంత కాలం నియోజ కవర్గ అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉంటుందని విమర్శించారు. కొత్తగా పోటీ చేస్తున్న తనలాంటి వ్యక్తులకు అవకాశం కల్పించి నియోజకవర్గ అభివృద్ధికి మద్దతు పలకాలని ప్రజలను కోరారు. మామ అల్లుళ్ల చరిత్ర ప్రజలందరికి తెలుసునని వారి కల్లబొల్లి మాటలు నమ్మి మరోసారి మోసపో వద్దని ప్రజలను కోరారు. ప్రతీ ఎన్నికలలోను ఇద్దరు కలసి తెర వెనుక చీకటి ఒప్పందాల ను చేసుకొని తీరా ఎన్నికలయ్యాక లావాదేవిలను సరి చూసుకొని చక్కబెట్టు కుంటు న్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు. ఈ కార్య క్రమంలో అనిల్ కుమార్, ప్రశాంత్, మోహన్ చౌదరి, ఆదినారాయణ, రవి, బాగాది మోహన్, గోపాల్, జనార్ధన్, జగ్గుపల్లి మధు, తులసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.